విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 26, డిసెంబరు 2025

కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ ఆదేశాల మేరకు, తిరిగి సర్వే చేయబడిన గ్రామాల్లో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను 2026 జనవరి 2 నుండి 9 వరకు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భూమి, పట్టాదార్ పాస్ పుస్తకాలపై హక్కుల చట్టం,1971 ప్రకారం, పునఃసర్వేలో భాగంగా రూపొందించిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలలో రాజకీయ పార్టీల లోగోలు, పేర్లను తొలగించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిహ్నాన్ని చేర్చడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో సజావుగా, పారదర్శకంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ సందర్భంగా జనవరి 2 నుండి 9 వరకు ప్రతి రెవెన్యూ గ్రామంలో గ్రామసభలు నిర్వహించి, అర్హులైన పట్టాదారులకు ఎటువంటి పొరపాట్లు లేకుండా పాస్ పుస్తకాలు అందజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పంపిణీ ప్రక్రియలో వెబ్‌ల్యాండ్ రికార్డులతో ముద్రిత పాస్ పుస్తకాలను పూర్తిగా క్రాస్ చెక్ చేయాలని, సంబంధిత పట్టాదారుల బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా మాత్రమే పాస్ పుస్తకాలు అందజేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన బయోమెట్రిక్ పరికరాలు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. వీఆర్వోల ద్వారా ఆన్‌లైన్ ఇ - కేవైసి అప్లికేషన్ ఉపయోగించి పంపిణీ ప్రక్రియ చేపట్టాలని, లబ్ధిదారుల నుండి సరైన రసీదును రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. అలాగే, పాత పట్టాదార్ పాస్ పుస్తకాలను తిరిగి సేకరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సహా అన్ని వాటాదారులకు షెడ్యూల్‌ను ముందుగానే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంపిణీ కార్యక్రమం సజావుగా, సమయపాలనతో జరగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వారీ పంపిణీ షెడ్యూల్‌ను ఈ నెల 30 నాటికి భూపరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయానికి పంపించాలని అధికారులను ఆదేశిస్తూ, ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో, బాధ్యతాయుతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

పురాతన బావులను సంరక్షించుకుందాం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : గ్రామాలలో పూర్వీకులు బావులు తవ్వించి త్రాగునీటిని అందించారని వాటిని సంరక్షించుకోవడం మన బాధ్యతని సిఐ రమేష్ బాబు అన్నారు. గురువారం మండలంలోని నందిపాడు గ్రామంలో ప్రజలు స్వచ్ఛంద సేవకులు చేపట్టిన పురాతన బావి పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. గ్రామాలలో పూర్వీకులు ఐక్యమత్యంతో అందరికీ అనుకూలంగా ఉండేలా మంచి నీటి బావులను తవ్వించి దప్పిక తీర్చారన్నారు. బావులను తవ్వి అవి పూడి పోకుండా ఎంతో అందంగా రాతి కట్టడాలు కట్టి శిల్ప కల నైపుణ్యం కూడా చేశారన్నారు. కొన్ని బావుల అంతర్భాగంలో గదులను నిర్మించి అందులో శిల్పాలను చెక్కిన తీరు ఎంతో అద్భుతంగా ఉన్నాయని, అయితే ఆధునిక కాలంలో వాటి సంరక్షణ చెత్త చెదారంతో నిండి నిరుపయోగంగా మారాయన్నారు. స్వచ్ఛంద సేవకులు పురాతన బావులను గుర్తించి అందులో పూడిక తీత పనులను చేపట్టడం ఎంతో హర్షనియన్నారు. పనుల్లో ప్రజలు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల ఐక్యత, నేటి ఆవశ్యకతపై సదస్సు

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సీపీఐ, శత జయంతి ఉత్సవాల సందర్భంగా దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత - నేటి ఆవశ్యకత అనే అంశంపై ఈ నెల 27న ఉదయం 11 గంటలకు నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సులో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పి.రామచంద్రయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండల కార్యదర్శులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు,సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రంగనాయుడు కోరారు.

అన్నప్రసాద పథకాని విరాళం

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రంలోని దేవస్థానం వారు నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద పథకానికి కె.సావిత్రమ్మ, నంద్యాల అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ.లక్ష ఒక రూపాయిని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె.శివప్రసాద్‌కు గురువారం అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందించి దాతను ప్రోత్సహించారు.

గోళ్ల రాజేష్ సహకారంతో చీరలు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం జ్ఞానాపురం పెద్ద చర్చి సమీపంలో సీనియర్ రిపోర్టర్, ఏపీయుడబ్ల్యూజే నంద్యాల ఉపాధ్యక్షులు నూర్ భాషా ఆధ్వర్యంలో నంద్యాల వాసి, ప్రముఖ వ్యాపారవేత్త గొళ్ళ రాజేష్ ఆదేశాలతో క్రిస్మస్ పండుగ సందర్భంగా గురువారం పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు క్రిస్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, ఆకుమల్ల రహీం,నర్సింహులు, శివరామిరెడ్డి, పాస్టర్లు, కార్యక్రమ సమన్వయకర్త నూర్ భాషా తదితరులు మాట్లాడుతూ నంద్యాలవాసి, వ్యాపారవేత్త గొళ్ళ రాజేష్ స్థానికంగా అందుబాటులో లేనప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలు అందించి క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలనే తలంపుతో ప్రతి ఒక్కరూ బాగుండాలని ఆయన కోరిక మేరకు ఈ రోజు దాదాపు 200 మందికి పైగా చీరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. యేసు ప్రభు జన్మదిన సందర్భంగా ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ పర్వదినాన్నీ సంతోషంగా జరుపుకున్నారు.

గుండె నొప్పితో వైసీపీ నాయకుడు మృతి

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని మందలూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి గుండె నొప్పితో గురువారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివ రాల మేరకు శ్రీనివాసరెడ్డి గురువారం గ్రామంలోని తన సన్నిహితులతో మాట్లాడి ఇంటికి వచ్చి గుండె నొప్పిగా ఉందని చెప్పి ఒక్కసారిగా కుప్పకూలి పోయాడన్నారు. మృతుడు శ్రీనివాసరెడ్డి భార్య నిర్మలమ్మ గ్రామ సర్పంచి కావడంతో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా షేక్ హుస్సేన్ భాష

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన కౌన్సిలర్ షేక్ హుస్సేన్ భాషకు నంద్యాల పార్లమెంట్ జిల్లా స్థాయి అధికార ప్రతినిధి పదవి వరించింది. ఎన్నో సంవత్సరాలుగా టీడీపీకి, భూమా కుటుంబానికి అనుచరులుగా, అభిమానులుగా ఉంటూ వచ్చిన షేక్ హుస్సేన్ భాషకు నంద్యాల పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించినట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు హుస్సేన్ భాషాకు జిల్లా అధికార ప్రతినిధి పదవి వరించినట్టు తెలియజేశారు. కౌన్సిలర్‌గా, టీడీపీ ముఖ్య నేతగా భూమా కుటుంబానికి ప్రధాన అనుచరులుగా ఉంటూ వచ్చిన వచ్చిన హుస్సేన్ భాషకు ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు ఎమ్మెల్యేకి హుస్సేన్ బాషా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా హుస్సేన్ బాషాకు పార్టీ శ్రేణుల నుంచి అభిమానుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

మంచాల చంద్రమౌళీశ్వర్ రెడ్డిని పరమార్శించిని బీసీ ఇందిరారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణానికి చెందిన హిమాచల్ హాస్పిటల్ అధినేత మంచాల చంద్ర మౌళీశ్వరెడ్డి అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. గురువారం విషయం తెలుసుకున్న మంత్రి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి హాస్పిటల్‌కి చేరుకొని మంచాల చంద్రమౌళీశ్వర్ రెడ్డిని పరమార్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

యువకులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : యువకులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జయంత్ హాస్పిటల్ అధినేత, విజ్ఞాన్ కళాశాల, వేదాంత్ లెర్నింగ్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మండలంలోని భాస్కరాపురం గ్రామంలో గురువారం క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని ఏబీఎమ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు రెండవ రోజు హెూరాహెూరీగా జరిగాయి. దాదాపు 22 టీములు వచ్చాయని సంఘ సభ్యులు పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి జయంత్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వినోద్ కుమార్ రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు మొల్ల జాకీర్ హుస్సేన్ , మూడవ బహుమతి రూ.10 వేలు గ్రామ మాజీ సర్పంచ్ గొల్ల ఉసేనయ్య, నాలుగవ బహుమతి పుల్లయ్య యాదవ్ రూ.5 వేలు బహుమతులు గెలుపొందిన క్రీడాకారులకు సంఘ పెద్దల ఆధ్వర్యంలో అందజేస్తారు. అయితే రెండవ రోజు జరిగిన కబడ్డీ పోటీలను జయంత్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొనే వారు గెలుపోటములు సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు రమేష్ బాబు, ఆంధ్రప్రభ విలేకరి స్వామన్న, మాజీ సర్పంచ్ టీడీపీ సీనియర్ నాయకులు ఉసేనయ్య, వీరణరాయణ, మద్దూరు శ్రీనివాసులు, రాజమూరి వీరస్వామి, దాదేపోగు యేసన్న, మద్దూరు సుంకన్న, మద్దూరు వెంకట రమణ, శివచిన్నయ్య, చంద్రశేఖర్, మద్దూరు రాముడు, రాజమూరి ప్రతాప్, బాలమాసి, కోచ్ కొండెపోగు చిన్న సుంకన్న, గొల్ల వెంకటేశ్వర్లు, గొల్ల చిన్నయ్య, ఏ బి ఎమ్ సంఘం యూత్, సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో గోల్డ్ మేడల్ సాధించిన స్నేహిత్

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: నందికొట్కూరు పట్టణంలోని శ్లోకా స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న భాస్కరాపురం గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు కుమారుడు స్నేహిత్ గతంలో బెంగళూరులో జరిగిన నేషనల్ తైక్వాండలో, రెండు రోజుల క్రితం కర్నూల్‌లో జరిగిన టైక్వాండో మీట్‌లో గోల్డ్ మెడల్ సాధించడంతో మండలంలోని భాస్కరాపురం గ్రామంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జయంతి హాస్పిటల్ అధినేత డాక్టర్.వినోద్ కుమార్, వ్యాయామం ఉపాధ్యాయులు కొండేపోగు చిన్న సుంకన్న, ఏఐవైఎఫ్ కర్నూలు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు సాత్విక్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి క్రీడలకు అలవాటు పడాలని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారన్నారు. పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు అన్నారు. గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించేందుకు మావంతు అందిస్తామని వారన్నారు. గ్రామీణ క్రీడాకారులను గౌరవించి ప్రోత్సహించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు అన్నారు.

అటల్ జీ సేవలు పలువురికి మార్గదర్శకం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : అటల్ జీ సేవలు పలువురికి మార్గదర్శకమని బీజేపీ కిసాన్ మోర్చాజిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయ్ శతజ యంతి వేడుకల సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చాజిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి మాట్లాడుతూ అటల్ జీ రాజకీయ జీవనం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని, స్ఫూర్తి దాయకమన్నారు. నరేంద్ర మోడీ విదానాలను ఎంచుకుని సరికొత్త ఒరవడి సృష్టిస్తూ ప్రపంచం లోనే అటల్ జీ, మోడీ సుపరిపాలన ఆదర్శంగా, అద్భుతంగా ఉందన్నారు. జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్నీ యజ్ఞం లాగా చేపట్టి విజయవంతం చేసారని బిజ్జం ప్రశంసించారు. బిజెపి నాయకులు కశెట్టి చంద్ర, రామ చంద్రారెడ్డి, చిరంజీవి రెడ్డి, బొమ్మిరెడ్డి, రవి, చాందిని, రాజేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణంలో క్రిస్మస్ పండుగ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. కోవెలకుంట్ల మండలం బిజినివేముల గ్రామానికి చెందిన ఏపీ హెూం శాఖలో పనిచేస్తున్న పోలీస్ బ్రదర్స్‌లో ఒకరైన ఏ ఎస్సై ఓబులేసు ఆధ్వర్యంలో కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ అతిథి గృహంలో క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి బివి ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు డాక్టర్ పేరా శ్రీధర్ రెడ్డి,టీడీపీ న్యాయవాద విభాగం నాయకులు ప్రముఖ న్యాయవాది వడ్డే ఆంజనేయులు, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డె సుబ్బరాయుడు, సీనియర్ జర్నలిస్ట్ టీవీ9 రిపోర్టర్ జవహర్‌తో పాటు బిజినముల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, బద్దెన్న రేవనూరు, మనోహర్, రాధాకృష్ణా, సుబ్బరాయుడులతో పాటు పలువురు పాల్గొన్నారు.

మానవాళి రక్షణార్థమై క్రీస్తు జన్మించెను

విశాలాంధ్ర - రుద్రవరం : సర్వ మానవాళి రక్షణార్థమై క్రీస్తు పశువుల పాకలో జన్మించాడని సీఎస్ఐ రెవరెండ్ సురేష్ బాబు తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల కేంద్రం తోపాటు మండలంలోని క్రైస్తవ సోదరులు బుధవారం మండల పరిధిలోని ఆలమూరు, పేరూరు, కోటకొండ, నరసాపురం, పెద్ద కంబలూరు, బీరవోలి, తిమ్మనపల్లి, చిన్న కంబలూరు తదితర గ్రామాలలో చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలను జరిపారు. గురువారం అర్ధరాత్రి నుండి సిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. అనంతరం గురువారం జరిగిన క్రిస్మస్ ప్రభు భోజన ప్రార్థనలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవరెండ్ సురేష్ బాబు, రిటైర్డ్ రెవరెండ్ జాన్‌లు సంఘస్తులకు క్రిస్మస్ సందేశాన్ని బోధించారు. క్రీస్తు తన్ను తాను తగ్గించుకొని లోక రక్షకుడుగా పశువుల పాకలో జన్మించాడన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు సూచించిన తగ్గింపు స్వభావం కలిగి సమాజంలో నడుచుకోవాలన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకొని కేకులను కట్ చేశారు. క్రిస్మస్ సందర్భంగా మండల కేంద్రంలో సంఘ పెద్దలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

ప్రేమ, త్యాగం, మానవత్వం ప్రపంచానికి ఎంతో అవసరం



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఏసుక్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని గ్రహించినట్లైతే ప్రేమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన బోధనలో స్పష్టంగా చెప్పారని ఆళ్లగడ్డ 5వ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శివ ప్రసాదరావు తెలిపారు. మండలంలోని బత్తలూరు గ్రామంలో గురువారం న్యాయవాది అవుకు వెంకటయ్య స్వగృహంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని వెంకటయ్య ఆహ్వానం మేరకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శివ ప్రసాద రావు హాజరయ్యారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా అవుకు వెంకటయ్య చేత కేక్ కట్ చేసి ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది రమణయ్య తో పాటు న్యాయవాదులు సుబ్బయ్య, తోట నరసయ్య, గోపు శ్రీనివాసులు, లక్ష్మి నరహరి, తిరుపాల్ రెడ్డి, వెంకట ప్రసాద్, రఘురాం రెడ్డి తదితరులతో పాటు పలువురు పాల్గొని అవుకు వెంకటయ్యకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

అన్ని మతాల వారు సోదరభావంతో మెలగాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణంలోని చర్చి ఆఫ్ సౌత్ ఇండియా (సిఎస్ఐ) నంద్యాల డయాసిస్ పరిధిలోని హెూలీ క్రాస్ కేథడ్రల్, హెూలీ క్రాస్ సెంటెనరీ చర్చి (పెద్ద చర్చి) నందు క్రిస్మస్ పర్వదిన వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మంత్రి ఫరూక్ చర్చి ప్రాంగణంలో కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ లోకరక్షకుడు జన్మించిన ఈ రోజున శాంతి, ప్రేమ, కరుణ అనే సందేశం సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని మతాల వారు సోదరభావంతో మెలగాలని, మత సామరస్యం దేశానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం క్రైస్తవ మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.హెూసన్నా ప్రార్థనా మందిరం, సెయింట్ మాథ్యూస్ చర్చిల లో జరిగిన క్రిస్ మస్ ప్రార్థనల్లో కూడా మంత్రి ఫరూక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జోసెఫ్, పాల్ రాజారావు, చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, సిఎస్ఐ డయాసిస్ సెక్రటరీ ప్రభుదాస్, అసిస్టెంట్ సెక్రటరీ స్టీవెన్, మాజీ కౌన్సిలర్ కృపాకర్, 33వ వార్డు ఇంచార్జ్ జోసెఫ్, 26వ వార్డు టిడిపి ముఖ్య నాయకులు మల్లెల భాస్కర్, మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి, జార్జ్, శరత్, దివాకర్, సందీప్, దేవరాజ్‌తో పాటు పెద్దసంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - శిరివెళ్ళ : మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో గల సిఎస్ఐ చర్చి నందు గ్రామ క్రైస్తవ సోదరులు ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రపంచానికి ప్రేమ, శాంతి,మానవత్వ సందేశాన్ని అందించే మహత్తర పండుగ అని అన్నారు. ప్రభువు యేసుక్రీస్తు జననం ద్వారా అహింస, క్షమ, సేవాభావం వంటి గొప్ప విలువలు సమాజానికి పరిచయమయ్యాయని పేర్కొన్నారు. క్రీస్తు చరిత్ర మానవులందరూ సోదరులనే భావనను బలపరుస్తుందని, కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ ఆత్మ అని వివరించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవ పాస్టర్లకు కనీస వేతనాలుగా ప్రతి నెల ఐదు వేల రూపాయలు అందించే విధంగా చర్యలు తీసుకున్నదని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం పాస్టర్లకు భరోసానిచ్చే కార్యక్రమమని, ఇప్పటికే అర్హులైన వారికి ఈ సహాయం అందజేయడం జరుగుతున్నదని అన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండల కేంద్రం జూపాడు బంగ్లాతో పాటు ఆయా గ్రామాలలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా చర్చిలలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యేసు సూచించిన సన్మార్గాన్ని అలవర్చుకోవాలని జూపాడు బంగ్లా ఏబీఎమ్ చర్చి పాస్టర్ రమణయ్య సూచించారు.

కొత్తూరులో డోన్ ఆర్డీవో పూజలు

విశాలాంధ్ర - పాణ్యం : మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వరునికి గురువారం డోన్ రెవిన్యూ డివిజనల్ అధికారి కెపి నర్సింహులు పూజలు నిర్వహించినట్లు ఆలయ అధికారి రామకృష్ణ తెలిపారు. ఆయనకు ఆలయ సిబ్బంది వారికి స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు నారాయణ శర్మ ,కిట్టయ్య శర్మలు అభిషేకం చేసి తీర్థప్రసాదంను అందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు, రెవెన్యూ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాలూకా ఎస్సీ సెల్ నాయకులు దాలు రత్నమయ్య మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని దేశంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రేమ కరుణ ద్వారా ప్రపంచ మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. కూటమి ప్రభుత్వంలో క్రిస్టియన్ పాస్టర్లకు క్రిస్మస్ కానుకను అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 8,418 మంది పాస్టర్లకు గౌరవ వేతనం నిధులు విడుదల చేయడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్, రంగస్వామి, సజ్జల నాగేంద్ర,దూదేకుల బాబు,సాదక్,అబ్దుల్‌లు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - పాణ్యం : మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు ఆయా గ్రామాల్లో చర్చిలలో విద్యుత్ అలంకరణతో తీర్చిదిద్దారు క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ శాంతి సామరస్యం తదితర గుణాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థన చేసినట్లు వారు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

చలో బొల్లవరం అడ్డుకోవడం దుర్మార్గం

- ఖనిజ సంపద దోచుకోవడానికే ఆపరేషన్ కగార్
- కార్పొరేట్ ఇండియాగా మారుస్తున్న పాలకులు : వామపక్ష ,ప్రజాసంఘాల నాయకులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మావోయిస్టు నాయకులు నంబాళ్ళ కేశవరావు, హిడ్మా, రాజీ, ఇతర నాయకుల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడంతో ఈనెల 23న చలో బొల్లవరం నిర్వహించి అక్కడ అమరవీరులకు నివాళులు అర్పించాలని ఏర్పాటు చేసిన బహిరంగ సభను పోలీసులు అడ్డుకోవడంను వామపక్ష, ప్రజసంఘాల నాయకులు ఖండించారు. గురువారం సీఆర్ భవన్‌లో రైతుకూలీసంఘం, సీపీఐ, సీపీఎం, రాయలసీమ విద్యావంతుల వేధిక, ఏపీ పౌరహక్కుల సంఘం, విరసం, ప్రజాసంఘాల ఐక్యవేధిక ఆద్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు రమణారెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించుటకు మొదట పోలీసులు అనుమతి ఇచ్చి తరువాత అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన భావప్రకటన స్వేచ్ఛను హరింప చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం హిడ్మా, రాజీలను బూటకపు ఎన్‌కౌంటర్ ద్వారా హత్య చేశారన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్‌లపై విచారణచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు కె.రామాంజనేయులు మాట్లాడుతూ సభను ఎందుకు అడ్డుకున్నారో పాలకులు చెప్పాలన్నారు. మావోయిస్టలను అంతమొందిస్తామని కేంద్రప్రభుత్వం-హెూం మంత్రి చెప్పడం అది ఏకరంగా రాజ్యాంగ బద్ధమైందో చెప్పాలన్నారు. బూటకు ఎన్‌కౌంటర్‌ల ద్వారా నంబాళ్ళ కేశవరావు, హిడ్మాలను,ఆపార్టీ కేంద్ర, రాష్ట్రకమిటీ నాయకులను చంపడం సీపీఐగా ఖండిస్తున్నామన్నారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేసిచర్చలకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. మావోయిస్టును లేకుండా చేసి, ఎన్నో ఎండ్లుగా అడవిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గిరిజనులను అక్కడ నుండి తరిమి వేసి అక్కడ ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్‌లకు అప్పగించడానికి జరుగుతున్న కుట్ర అన్నారు. కేంద్రప్రభుత్వం చేపట్టిన బూటకు ఎన్‌కౌంటర్‌లపై విచారణచేయించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే వారిని, నిర్భందించి జైళ్ళలో పెట్టి, ఎన్‌కౌంటర్‌లు చేసి హత్య చేస్తున్నారని తెలిపారు. చట్టప్రకారం అరెస్టులు చేసి కోర్టుకు హాజరు పరచాలన్నారు. అనంతరం సీపీఎం నాయకులు రాధాకృష్ణ మాట్లాడుతూ మోడీ రాజ్యాంగ వ్యతిరేఖి అన్నారు. ఖనిజ సంపద కార్పొరేట్ వారికి అప్పగించడనాకి దారుణాలు చేస్తున్నారని విమర్శించారు. పౌరహక్కుల సంఘం నాయకులు అల్లాబకాష్ మాట్లాడుతూ బూటకు ఎన్‌కౌంటర్‌లపై విచారణ చేపట్టాలన్నారు. రాజ్యాంగం చెప్పుకోవడానికి మాత్రమే ఉందని మోడీ పాలన రాజ్యాంగ ప రంగా జరగడం లేదన్నారు. భావప్రకటన స్వేచ్ఛను అడ్డుకుంటున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వాదులు ఇటువంటి వాటిని కలసి ఎదుర్కొనవలసిన అవసరం ఉందన్నారు. విరసం నేత పాణి మాట్లాడుతూ ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేఖంగా, హిడ్మా, కేశవ్‌రావు ఎన్‌కౌంటర్‌లకు వ్యతిరేఖంగా దేశవ్యాప్తంగా అనేక ఆందోళనలు జరిగాయన్నారు. కగార్‌కు వ్యతిరేఖంగా జరుగుతున్న ఉద్యమాలను అణచివేయాలని చూస్తున్నారన్నారు. హిడ్మా అంటే పాలకులకు భయం పుడుతుందన్నారు. పౌరుల భావప్రకటిన స్వేచ్ఛను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఆయుదాలు వదిలి పెట్టమని హెూం మంత్రి కోరితే లొంగిపోము అన్న వారిని హత్య చేస్తున్నారని లొంగి పోయిన వారిని వదిలి వేస్తున్నారన్నారు. మావోయిస్టుల నిర్మూలనే ధ్యేంగా ఆపరేషన్ కగార్ ఏర్పాటు చేశారన్నారు. మోడీ దేశంను కార్పొరేట్ ఇండియాగా మార్చారన్నారు. అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవడానికి మావోయిస్టులపై మారణకాండ చేస్తున్నారని,గిరిజనులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. గాదె ఇన్నయ్య అరెస్టును దుర్మార్గమని నాయకులు ఖండించారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం, ప్రజాసంఘాల హక్కుల వేధిక నాయకులు బస్తిపాడు రామకృష్ణారెడ్డి, రైతుకూలీ సంఘం నాయకులు సుంకన్న, రాయలసీమ విద్యావంతుల వేధిన నాయకులు రత్నం ఏసోపు, పర్లసుంకన్న, సీపీఎం నాయకులు రాముడు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన ఉద్యమాలు చేపట్టేది కమ్యూనిస్టులే

విశాలాంధ్ర-పత్తికొండ: పేద ప్రజల పక్షాన ఉద్యమాలు చేపట్టేది కమ్యూనిస్టు పార్టీ లేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు అన్నారు. గురువారం సీపీఐ శత వార్షికోత్సవాలను పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని దిద్ది చేను కొట్టాల కాలనీలో పార్టీ పథకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య ఆవిష్కరించారు. మండలంలోని కొత్తపల్లి, పందికోన గ్రామాలలో పార్టీ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఆవిష్కరించగా, వీకే ఆదినారాయణ రెడ్డి కాలనీలో జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాజా సాహెబ్, నలకదొడ్డిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బి.సురేంద్ర కుమార్ పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజలు, కష్టజీవులు కార్మికుల పక్షాన నిరంతరం ప్రజా ఉద్యమాలు చేపట్టేది భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భూ సంస్కరణల చట్టం, బ్యాంకుల జాతీయ కరణ, రాజభరణాల రద్దు, పెట్టి చాకిరి విముక్తికై, దున్నేవాడిదే భూమి అన్న నినాదంతో భూ పోరాటాలు చేపట్టి లక్షలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన ఘన చరిత్ర సీపీఐకే దక్కిందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ జనవరి 18న ఖమ్మంలో జరిగే సీపీఐ శత వార్షికోత్సవాల ముగింపు సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యు. కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, తిమ్మయ్య, కృష్ణయ్య, పెద్ద ఈరన్న, గిడ్డయ్య గౌడ్, నెట్టికంటయ్య, శాఖ కార్యదర్శులు రవి, శంకర్, హనుమంతు, రవికుమార్, భక్షాల ఈరన్న, పార్టీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 2 నుండి 9 వరకు పాస్ పుస్తకాల పంపిణీ : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రీ సర్వే చేసిన గ్రామాల్లో వచ్చే జనవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభల్లో పాత భూ హక్కు పత్రాల స్థానంలో రైతులకు రాజ ముద్రతో ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయా గ్రామాల్లో నిర్దేశించిన రోజున రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అధికారులు పంపిణీ చేస్తారని తెలిపారు.ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామ సభల తేదీల గురించి రెవెన్యూ అధికారులు ముందుగానే తెలియచేస్తారని, ఆ రోజున రైతులు గ్రామ సభలకు హాజరై కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

28న కైరుప్పలలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోనే కైరుప్పల గ్రామంలో కామ్రేడ్ బండమీది వెంకటేశ్వర్లు సేవా సమితి ఆధ్వర్యంలో శాంతిరాం కంటి ఆసుపత్రి కర్నూలు వారి సహకారంతో ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సేవా సమితి సభ్యులు రమేష్, వీరేష్‌లు తెలిపారు. గురువారం కైరుప్పల గ్రామంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం స్థానిక తేరు మండపం సమీపంలో ఉన్న పాత ప్రాథమిక పాఠశాల భవనంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సీఐ గంగాధర్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ప్రారంభించనున్నారని తెలిపారు. మండలం వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి ఆపరేషన్‌కు ఎంపికైన రోగులను క్యాంపు రోజే ఉచిత బస్సులో కర్నూలుకు తరలించి, అక్కడ మూడు రోజులు భోజనం, వసతి కల్పించి, ఆపరేషన్ అనంతరం మళ్లీ ఉచిత బస్సులో స్వగ్రామాలకు తీసుకువస్తామని తెలిపారు. కంటి పరీక్షకు వచ్చే వారు తప్పనిసరిగా హెల్త్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు శేఖర్, సురేష్, ఓంకార్, రఫీ, సంతోష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోడిగుడ్ల ఏసేపు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : కర్నూలు జిల్లా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దకడబూరుకు చెందిన కోడిగుడ్ల ఏసేపు నియమితుల య్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను టీడీపీ కేంద్ర పార్టీ కార్యాలయం విడుదల చేసింది. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. టీడీపీ అధిష్టానం తనపై నమ్మకంతో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు, జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మకు, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
muthoot HOUSING FINANCE
రిజిస్టర్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, కార్పొరేట్ ఆఫీస్ : 12/ఏ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా ఖాతా వర్తించే వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్‌ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయుడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్‌ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	రుణ ఖాతా సంఖ్య MHFLPROKUR000005014900 1. షేక్ ఇర్ఫాన్ 2. షేక్ చాందినీ	09-డిసెంబరు-2025	16-డిసెంబరు-2025	11 డిసెంబరు-2025 నాటికి రూ.5,52,241.50/- (ఐదు లక్షల యాభైరెండువేల రెండువందల నలభై ఒక్క రూపాయల యాభై పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, కర్నూలు (ఆర్.ఓ.) ఎస్‌ఆర్‌ఓ. పరిధి, కర్నూలు మండలం, పి రుద్రవరం గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే నం.395/2, 396/1బి, 396/2, ప్లాట్ నం.15, హౌస్ నం.5-73ఎ వద్ద ఎసిసి షీట్లతో కూడిన నివాసిత భవనంతో 114.45 చదరపు గజాలు విస్తీర్ణంతో కూడిన భూమి ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ప్లాట్ నం.16, పడమర: ప్లాట్ నం.14, ఉత్తరం: 20 అడుగుల రోడ్డు (ప్లాన్ ప్రకారం), దక్షిణం: ప్లాట్ నం.8			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్‌ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్‌ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్‌ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుండి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: కర్నూలు తేదీ: 26 డిసెంబరు, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కురువలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : కురువలు అన్ని రంగాలలో రాణించాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. గురువారం నగరంలోని పెద్దపాడు రోడ్డులో గల శ్రీ భీరలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కురువ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ , నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కురువలకు సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించిన ఎంపీ, అనంతరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కర్నూలు ఎంపీ టికెట్ బీసీలకు కేటాయించినప్పుడు, ఈ సారి వదులుకుంటే మరోసారి కురువలకు అవకాశం రాదన్న ఉద్దేశంతో, ఆ టికెట్ తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు ఎదురుకున్నానన్నారు. తన కుల బాంధవులు కురువలందరూ ఏకదాటిగా మద్దతు తెలిపడంతోనే లక్షకు పైగా మెజార్టితోతో ఎంపీగా గెలుపొందానన్నారు. వచ్చే ఎన్నికల్లో కురువలకు జిల్లాలో ఒక ఎంపీ టికెట్‌తో పాటు ఒక ఎమ్మెల్యే టికెట్ వచ్చేలా కృషి చేస్తానన్నారు. కురువలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి స్థానానికి పోటీ పడాలన్నారు. ఇక ఈ సారి జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని కురువలకు దక్కేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీ, కురువలు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాసులు, రామ కృష్ణ,ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం చైర్మన్ శ్రీనివాసులు ,కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులే : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రత్యామ్నాయం కమ్యూనిస్టు పార్టీలే అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. గురువారం మద్దికేర మండలం మదనంతపురంలో సీపీఐ శత వార్షికోత్సవాలు సీనియర్ నాయకులు సంజీవులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పార్టీ పతాకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా ఉన్నాయని, రాజ్యాంగ విచ్చిన్నానికి కేంద్రం కుట్ర పడుతుందని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఏమాత్రం పాత్రలేని పార్టీలు నేడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశ రాజకీయ వ్యవస్థలను విధ్వంసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. సీపీఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 101లో అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ శ్రేణులు గ్రామ, గ్రామాన అన్ని శాఖలలో పార్టీ పథకాలను ఎగురవేసి,జనవరి 18న ఖమ్మంలో జరిగే శతవార్షికోత్సవాల ముగింపు సభకు అధిక సంఖ్యలోపార్టీ శ్రేణులు, సానుభూతిపరులు హాజరై విజయవంతం చేయాలన్నారు. అనంతరం మదనంతపురంలో గత 20 సంవత్సరాలుగా సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, పార్టీ నాయకులుగా సేవలు అందించిన మాజీ ప్రజా ప్రతినిధులను, నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రాజా సాహెబ్, మండల కార్యదర్శి నాగరాజు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, ప్రజా సంఘాల నాయకులు రంగన్న, వెంకటరాముడు, మహేష్, నెట్టి కంటయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హాలహర్విలో ఏఐటీయూసీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - హాలహర్వి : హాలహర్వి మండల కేంద్రంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూపేష్, రంగన్న, మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న సిపిఐ శతజయంతి ఉత్సవాలను ప్రతి కార్యకర్త, ప్రజాసంఘ నాయకుడు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల కార్మిక వర్గం నష్టపోతున్నదని, హక్కుల సాధన కోసం సంఘటిత పోరాటాలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఏఐటీయూసీ కార్యాలయం ద్వారా మండల స్థాయిలో కార్మిక సమస్యలను ప్రజా సమస్యలుగా తీసుకెళ్లేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు, ఈ కార్యక్రమంలో లింగప్ప శివప్ప అంజి తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణ శివారు ప్రాంతాల్లో ఎక్సైజ్ పోలీస్ అధికారులు నాటు సారా తావరాలపై విస్తృతంగా దాడులు చేసి బెల్లం ఊట ధ్వంసం చేశారు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం కర్నూల్ ఎక్సైజ్ ఎస్ ఐ తేజ, కోడుమూరు ఎక్సైజ్ ఎస్ఐ చంద్రమోహన్, జె లక్ష్మి గూడూరు పట్టణంలో తనిఖీలు చేపట్టిగ 830 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నాటు సారా విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపుదామని హెచ్చరించారు. బెల్లఊట తయారుదారులపై కేసు నమోదు చేశామని బెల్లం ఊట తయారు చేసే ముఖ్య వ్యక్తి పరార్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తించి పదవి ఇచ్చినందుకు బాధ్యత ఎంతో పెరిగింది

విశాలాంధ్ర-హొళగుంద: జిల్లాలో పూర్తిగా వెనుకబడిన మారుమూల మండలానికి టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పదవి బి.అబ్దుల్ సుభాన్‌కు ఇచ్చినందుకు బాధ్యత ఎంతో పెరిగిందని మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అన్నారు. మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.అబ్దుల్ సుభాన్, మండల తెలుగు యువత కార్యదర్శి బకాడీ వీరేష్, తాలూకా ఐ టీడీపీ కార్యదర్శి ఖాదర్బాషాకు గురువారం స్థానిక సిద్దేశ్వర స్వామి రైస్ మిల్ ఆవరణంలో టిడిపి సీనియర్ నాయకులు, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, హొళగుంద జమాయెతే ఆలే హదీస్ కమిటీ నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

అటల్ బిహారి వాజపేయిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ / నందవరం : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని మంత్రాలయం ఆత్మ నిర్భార్భరత్ నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజు దేశాయ్ అన్నారు. గురువారం వాజ్ పేయి 101 జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు ప్రభుత్వం ఆసుపత్రిలో బాలింత మహిళలకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుల్లో వాజ్పేయి ముదురు స్థానంలో ఉంటారని అలాంటి వ్యక్తిని మనమందరం స్మరించుకోవడం మన బాధ్యతలని అన్నారు. అనంతరం బీజేపీ సిద్ధాంతలకు చేస్తున్న దేశ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులైన 24వ వార్డు మల్లికార్జున ఆధ్వర్యంలో చాకలి నాగరాజు, రంగన్న 17వ వార్డు బజారి, లక్ష్మన్న, 14వ వార్డు వి.రఘు, వీరేష్, శ్రీనివాసులు, ఈరన్న, అశోక్ బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్, 21 వార్డ్ కౌన్సిలర్ విజిఎ దయాసాగర్లతో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రామన్న గౌడ్ వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాస్కర్ శిల్పి, గాజుల సురేంద్ర, ఉపాధ్యాయులు భీమన్న, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

మాజీ మండల అధ్యక్షులు మృతి

అంతిమయాత్రలో విష్ణువర్ధన్ రెడ్డి, బొగ్గుల దస్తగిరి

విశాలాంధ్ర - సి.బెళగల్ : సి.బెళగల్ మాజీ మండల అధ్యక్షుడు దేవరాజు అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. దేవరాజు మృతి చెందిన విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు మండల పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు ఆయా గ్రామాల ప్రముఖులు హాజరై ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మండల అధ్యక్షులు దేవరాజు జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ డి.విష్ణు వర్ధన్ రెడ్డికి మొదటి నుండి ముఖ్య అనుచరునిగా ఉన్నారు. దేవరాజు మృతి చెందిన విషయం తెలుసుకున్న డి.విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బొగుల దస్తగిరితో కలిసి పోలకల్ గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొని ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి ప్రకటించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే మణి గాంధీ, ముడుమాల జగదీశ్వర్ రెడ్డి గూడూరు అస్లాం, మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్, ఎస్ఎం.భాష తదితర ముఖ్య నాయకులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. దేవరాజు ఒకసారి పోలకల్ గ్రామ సర్పంచుగా అలాగే సి.బెళగల్ మండల అధ్యక్షులుగా పనిచేసి మండల అభివృద్ధి కొరకు నిరంతర కృషిచేసి మండల ప్రజల మన్ననలు పొందిన నాయకునిగా మండలంలో మంచి పేరు సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆయన భార్య పోలకల్ గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు.

శతజయంతి సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - ఆస్పరి : సీపీఐ ఆవిర్భావానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జనవరి 18వ తేదీ ఖమ్మంలో నిర్వహించనున్న సీపీఐ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సీపీఐ మండల కార్యదర్శి విరూపాక్షి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోనే కలపరి గ్రామంలో సీపీఐ జెండాను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూరులో ఆవిర్భవించి, 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని తెలిపారు. భూమికోసం, భుక్తికోసం, విముక్తికోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో వీరులు తమ ప్రాణాలు అర్పించారని, వారి త్యాగాలు చరిత్రలో అజరామరమై నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి రంగన్న, కైరుప్పల గ్రామ శాఖ కార్యదర్శులు వీరేష్, సోమన్న, గిడ్డయ్య, సీపీఐ, రైతు సంఘం నాయకులు చంద్రప్ప, బీరప్ప, ఉరుకుందు, ఏఐవైఎఫ్ నాయకులు వీరేషు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షునితో గుడిసె ఆధి కృష్ణమ్మ భేటీ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: టీడీపీ జిల్లాల అధ్యక్షుల నియామకం తర్వాత మొట్ట మొదటిసారి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆధి కృష్ణమ్మ గురువారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ విశాలాంధ్ర పత్రికతో మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష పదవితో బాధ్యత పెరిగిందని, నిబద్ధత మరింత బలపడిందన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం జిల్లా స్థాయిలో సంస్థాగత నిర్మాణం,కేడర్ను మరింత శక్తివంతం చేయడం, రానున్న రాజకీయ కార్యక్రమాలపై విస్తృతంగా సుదీర్ఘ సమయం పాటు చర్చించడం జరిగింది. తమపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎంతో నమ్మకాన్ని ఉంచి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడంతో మరోసారి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ ఆశయాలు, నాయకత్వం సూచించిన దిశా నిర్దేశాల మేరకు జిల్లా అభివృద్ధి పార్టీ విజయం కోసం అంకితభావంతో పనిచేస్తానని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు భరోసా ఇచ్చారు. ముందుగా పల్లా శ్రీనివాసరావుకు శాలువకప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో అమరావతి విద్యాసంస్థల అధినేత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 26, డిసెంబరు 2025

జిల్లా ప్రకటించకపోతే ఉద్యమం ఉధృతం

విశాలాంధ్ర - ఆలూరు : ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఉద్యమం గురువారంతో 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన సమితి పిలుపు మేరకు వాల్మీకి సంఘం నాయకులు రిలే నిరాహార దీక్షల్లో కూర్చొని తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు అరికెర వెంకటేశులు, మాజీ ఎంపీటీసీ భాస్కర్, ఎల్లార్తి అర్జున్, వాల్మీకి వరుణ్, మాట్లాడుతూ ఆదోని జిల్లాగా ప్రకటిస్తే ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలకు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టంగా తెలిపారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, పరిపాలనా సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా కేంద్రాగా దూరంగా ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారని, ముఖ్యంగా పేదలు, కార్మికులు, రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదోని జిల్లా ఏర్పాటే ఈ ప్రాంత సమస్యలకు శాశ్వత పరిష్కారమని వాల్మీకి నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదోని జిల్లాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. డిమాండ్‌ను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా, స్థానిక సంస్థల ఎన్నికలు సహా రాబోయే అన్ని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తప్పనిసరిగా గుణపాఠం చెప్తామని స్పష్టం చేశారు. ఆలూరు జిల్లా సాధన సమితి నాయకులు భూపేష్, కత్తి రామాంజనే యులు, మాట్లాడుతూ, ఈ ఉద్యమం పార్టీలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలతో కొనసాగుతోందని, అన్ని వర్గాలు, అన్ని సంఘాలు మద్దతు తెలపాలని పిలుపుని చ్చారు. ఆదోని జిల్లా సాధన ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారిందని, జిల్లా సాధించే వరకు పోరాటం ఆగదని వారు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు కొరుకుందు శ్రీరాములు, మధు, వీరేష్, దేవేంద్ర, నారాయణ, గురు ప్రసాద్, కన్నయ్య, మల్లేష్, జేఏసీ నాయకులు గుళ్యాం ఎల్లప్ప రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

హిందువులు ఐక్యంగా ఉండాలి

విశాలాంధ్ర - గూడూరు : హిందూ సమాజ పరిరక్షణ కోసం హిందువులంతా ఐక్యంగా ఉండాలని హిందూ జాగృతి కమిటీ సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని కె.నాగలాపురం ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూ కమిటీ సభ్యులు లోకేష్, రేణుక, గ్రామ పెద్ద తిమ్మారెడ్డి హాజరై హిందూ సమాజ బలోపేతంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ పరిరక్షణ బాధ్యత ప్రతి హిందూ పై ఉందని తద్వారా హిందువులు ఐక్యంగా ఉండి భారత సమాజాన్ని కాపాడుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బూడిదపాడు, పెంచికలపాడు, కే నాగలాపురం హిందువులు సురేష్, వెంకటేష్, కుమార్ రెడ్డి, కర్ణం యుగంధర్, బట్టు రాజశేఖర్, గిరి కుమార్, వంగూరు రాజు యాదవ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రజక ఆకాంక్ష సభకు ఎంపీకి ఆహ్వానం

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి మర్యాదపూర్వకంగా కలిసి ంది. నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించింది. ఈ సందర్భంగా ఈ నెల 28 వ తేదీన నంద్యాలలో నిర్వహించే రజక ఆకాంక్ష సభకు హాజరుకావాలని ఎంపీ ని ఆహ్వానించింది. అనంతరం రజకులు ఎదురుకుంటున్న సమస్యలను ఎంపీ నాగరాజు దృష్టి కి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ పండుగ

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద పెనాఏలు, ఇతర క్రైస్తవ సోదరుల చర్చిల్లో క్రిస్మస్ పండుగను గురువారం క్రైస్తవ సోదరులు ఘనంగా జరిపారు. ఆయా చర్చిల్లో ఫాదర్లు ప్రార్థనలు చేసి మత బోధనలను బోధించారు. క్రీస్తు బోధించిన బోధనలు జీవితంలో అమలు చేయాలని ప్రపంచ శాంతి సందేశాన్ని సారిన ఏసు నడిచిన మార్గంలో అందరూ నడవాలని ఫాదర్లు ఉపదేశించారు. క్రైస్తవ సోదరులతో చర్చిలు కిటకిటలాడాయి. క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు చర్చలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు అలాగే క్రైస్తవ సోదరుల ఇంటిపై నక్షత్ర గుర్తు విద్యుత్ దీపాలను వేలాడదీశారు. బంధుమిత్రులకు, హిందూ ముస్లిం సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు అని తెలిపారు. గజ్జెహళ్లి, వందవాగలి, ఇంగళదహాల్, ఎండి హళ్లి, పెద్దగోని హాల్, హెబ్బటం, హెచ్ కొట్టాల, చిన్న హ్యేట, ఎల్లార్తి తదితర గ్రామా ల్లో సభ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరిపారు.

విద్యుత్ దీపాలతో ముస్తాబైన మందిరాలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని క్రైస్తవులు చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా ఆయా చర్చిల పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని వివరిస్తూ క్రీస్తు తన్ను తాను తగ్గించుకొని లోక రక్షకుడుగా పశు వులపాకలోలు జన్మించడం జరిగిందని ప్రతి ఒక్క క్రైస్తవుడు క్రీస్తు సూచించిన తగ్గింపు స్వభావం కలిగి సమాజంలో మంచి చెడులను తెలుసుకొని నడుచుకోవాలని సంఘ కాపరులు తెలియజేశారు. అనంతరం ఒకరినొకరు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని కేకలను కట్ చేయడం జరిగింది.

బుట్టా ఫౌండషన్ ద్వారా తాగునీరు సరఫరా

విశాలాంధ్ర - నందవరం : నందవరంలోని ఎస్సీ కాలనీలో క్రిస్మస్ పండుగ సందర్భంగా తాగునీటి సమస్య తలెత్తకుండ గ్రామ ఉప సర్పంచ్, వైకాపా మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ తాగునీటిని ద్వారా సరఫరా చేయించారు. గత రెండు రోజులుగా ఎస్సీ కాలనీలో మాజీ ఎంపీ బుట్టా రేణుక, బుట్ట ఫౌండేషన్ అధినేత నీలకంఠప్ప ఆదేశాలతో బుట్టా ఫౌండేషన్ సహకారంతో మంచినీటికీ ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు చేసి, క్రైస్తవ సోదరీమణులు ఆనందంగా పండుగ జరుపుకునేలా మౌలిక సదుపాయాలు కల్పించారు. మతాలకు అతీతంగా ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగా చేసుకుని ప్రజాసేవలు చేపట్టే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దృక్పథానికి ఇది మరో ఉదాహరణగా నిలిచిందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

ఘనంగా ఓని సాంప్రదాయక వేడుక

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని రాంకో ఫంక్షన్ హాల్ నందు కలవటాల గ్రామ సర్పంచ్ కృష్ణ రంగారెడ్డి,సుమలత కుమార్తె ఓని సాంప్రదాయక వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రహదారులు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొనగా, టిడిపి నేతలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్నేహితులు, బంధువులు భారీగా తరలివచ్చారు. సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకను నిర్వహించారు. తరలివచ్చిన మహిళలు నేతలు యువతిని దీవించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూల రామేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు ఐ వి పక్కిరా రెడ్డి, తెలుగుయువత మండల అధ్యక్షులు గొంగటి హుసేన్ రెడ్డి,కొలిమిగుండ్ల సొసైటీ అధ్యక్షులు వివేకానంద రెడ్డి, కార్యదర్శి నంద్యాల ప్రసాద్,గూలి నాగేశ్వర్ రెడ్డి, గొంగటి చంద్రశేఖర్ రెడ్డి, నరసింహులు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలి : టీజీ వెంకటేష్

విశాలాంధ్ర - కర్నూలు : నగరంలోని క్రైస్ట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి ప్రతినిధులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌తో పాటు బిషప్ సంతోష్ ప్రసన్న రావు, వైస్ ప్రెసిడెంట్ మేకల రాజేంద్ర బాబు, డినరీ చైర్మన్ థీయోడోరు, స్వరూప్ బాబు, బాదం భాస్కర్ బాబు, కార్యదర్శి ఇమ్మానియేల్ ,ట్రెజరర్ భాగ్యరాజు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటీరియల్ కమిటీ ఎస్సీ ఎస్టీ సభ్యులు గుడిపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఈ క్రిస్మస్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. లోక కళ్యాణం కోసం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రభువును ప్రార్థిస్తారని ఆయన తెలిపారు. ఏసు క్రీస్తు పుట్టినరోజును క్రిస్మస్ పర్వదినంగా జరుపుకుంటారని, ఇది ఏసుక్రీస్తు శాంతి మార్గాన్ని చూపించిన రోజుగా ఆయన అభివర్ణించారు. ఏసుక్రీస్తు మనకోసం త్యాగాలు చేసి ప్రపంచానికి దశ దిశ నిర్దేశం చేశారని వివరించారు. పొరపాటున చేసిన పాపాలను క్షమించాలని ఏసుక్రీస్తును ప్రార్థిస్తారని వివరించారు. గతంలో రాజ్యాంగం అంటే భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని వివరించారు. భగవద్గీత అయిన, బైబిల్ అయినా, ఖురాన్ అయినా అందరికీ మంచి చేయాలని మాత్రమే బోధిస్తాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఏసుప్రభు చూపిన శాంతి మార్గాన్ని కోట్లాదిమంది ప్రజలు పాటిస్తున్నారని, ఇది మంచి పరిణామం వివరించారు. ఈ సందర్భంగా ప్రపంచంలోని అందరూ కలిసిమెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్టియన్స్ స్మశాన వాటిక అభివృద్ధికి తన కుమారుడు, రాష్ట్ర మంత్రి టీజీ 50 లక్షల రూపాయలు మంజూరు చేశారని వివరించారు. తాను కూడా కర్నూల్ నగరం తో పాటు పరిసర గ్రామాలలో చర్చిల నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాల్ ల నిర్మాణాన్ని చేపట్టామని తెలియజేశారు. అలాగే ఈ చర్చికి గతంలో హార్స్ వెహికల్ అందజేసినట్లు ఆయన గుర్తు చేశారు. చర్చి అభివృద్ధికి పెద్దలు కోరితే తమ వంతు సహకారం నిరంతరం ఉంటుందని ఆయన వెల్లడించారు. క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తెలియజేశారు.

లోక కల్యాణం నిమిత్తం యేసుకీస్తు పుట్టెను

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : లోక కల్యాణం నిమిత్తం యేసుక్రీస్తు మనుష్య కుమారునిగా పుట్టారని సీఎస్ఐ పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ రాజేంద్ర రెడ్డి సందేశమిచ్చారు. గురువారం పెద్దకడబూరు మండలంలోని హెచ్ మురవణి, కంబదహాల్, జాలవాడి, కంబళదిన్నె, కల్లుకుంట, చిన్నతుంబళం, బసలదొడ్డి, పెద్దకడబూరు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునే ఆయా గ్రామాలలోని క్రైస్తవులు భక్తి గీతాలతో పుర వీధుల గుండా భగవంతుని కుమారుడు మనుష్య రూపంలో కన్య మరియ గరానే పశు వుల పాకలో లోక కల్యాణం నిమిత్తం అవతరించారని భజన కార్యక్రమం నిర్వహించారు. పెద్దకడబూరు గ్రామంలో సీఎస్ఐ, ఆర్సీఎం చర్చీల వద్ద ఏర్పాటు చేసిన పశువుల పాకలు, అందులోని క్రీస్తు జననం ద ృశ్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. సాయంత్రం పెద్దకడబూరులోని సీఎస్ఐ, ఆర్సీఎం చర్చీలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఫాదర్ రాజేంద్ర రెడ్డి క్రిస్మస్ సందేశమిచ్చారు. లోక కల్యాణం నిమిత్తం దేవుని కుమారుడు మనుష్య రూపంలో యేసుకీస్తుగా భూమిపై అవతరించడాన్ని క్రిస్మస్‌గా జరుపుకుంటున్నామని తెలిపారు. యేసుకీస్తు కన్య మరియ గరానే బెత్లహేమ్ నందు పశువుల పాకలో జన్మించారని గుర్తు చేశారు. క్రీస్తు ఈ లోకంలో ముప్పై మూడున్నర సంవత్సరాల జీవించి మానవాళిని సన్మార్గంలో నడిపించారన్నారు. ప్రతి ఒక్కరూ దయ, కరుణ, జాలి, ప్రేమ, సోదరభావం వంటి లక్షణాలు కలిగి సత్ప్రవర్తనతో జీవించాలని క్రీస్తు ప్రభోదించారని తెలిపారు. యేసుకీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి క్రీస్తు అడుగు జాడలలో నడవాలని కోరారు.

క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు : క్రిస్మస్ పండుగ సందర్భంగా పలువురు నాయకులు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పెద్దకడబూరులోని ఆర్సీఎం, సీఎస్ఐ చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి అనుచరులు టీడీపీ యువనేతలు ఇంద్రసేనా రెడ్డి, నీలకంఠ రెడ్డి, మబ్బు అంజినయ్య సీఎస్ఐ, ఆర్సీఎం చర్చిలలో జరిగిన ప్రార్థనలలో పాల్గొని క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. బసలదొడ్డి గ్రామంలో ఆర్సీఎం చర్చిలో జరిగిన ప్రార్థన కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. క్రీస్తు సూచిన గుణాలను అలవరచుకొని సన్మార్గంలో నడవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో సీఎస్ఐ చర్చి సెక్రటరీ రోగన్న, ట్రెజరరీ ప్రసాద్, సంఘ పెద్దలు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు వైసీపీ పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

విశాలాంధ్ర-హొళగుంద : విద్యార్థి దశ నుండి విద్యార్థిని, విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ నాగరాజు అన్నారు. గురువారం స్థానిక సీజనల్ హాస్టల్లో శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా గణిత శాస్త్ర సబ్జెక్టుకు సంబంధించి ఉపాధ్యాయులు పోటీ పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోటీ పరీక్షలు పట్టుదలను పెంచడం కాకుండా తప్పు ఒప్పులని తెలుసుకుని ముందుకు వెళ్లడానికి వీలవుతుందన్నారు విద్యార్థి దశ నుండి క్రమశిక్షణను అలవర్చుకొని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే సాధ్యం కానిది అంటూ చదువుల్లో ఏది ఉండదన్నారు మనకు ఏదైనా అర్థం కాకపోతే ఎవరేమనుకున్నా పర్వాలేదు మౌనంగా ఉండకుండా ఉపాధ్యాయులతో చెప్పించుకోవాలన్నారు. వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు సోహెబ్, దుర్గయ్య, సీజనల్ హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - మంత్రాలయం : ప్రసిద్ధ.పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. దేశ నలమూలం నుంచి వచ్చినటువంటి భక్తులు మంత్రాలయంలో ఒక్కసారిగా కనిపించడంతో మంత్రాలయమంతా భక్తులతో కిటకిటలా డింది భక్తులు ఎక్కువ కావడంతో ట్రాఫిక్ అంతా వాహనాలతో ఎక్కువ రద్దీ కావడంతో మంత్రాలయం సీఐపీ రామంజులు తన సిబ్బందితో వాహనాలను భక్తులకు ఇబ్బంది లేకుండా కంట్రోల్ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు ఐపి నరసింహ వ్యాసరాచార్ శ్రీ మఠం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకున్నారు.

గిరక పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేత

విశాలాంధ్ర - నందవరం : మండల పరిధిలోనే మాచాపురం గ్రామం లో క్రిస్మస్ పండగ సందర్భంగా ఎద్దుల గిరక పోటీల్లో గెలుపొందిన జట్ల యజమానులకు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బివి జయ నాగేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు రెండు ఎద్దుల గిరక పోటీల్లో మొదటి స్థానం పి. కోటకొండ ఎద్దుల యజమానులు రూ.20వేల, రెండవ స్థానం లచ్చ మారి గ్రామం రూ. 15వేలు, 3వ స్థానం హనుమాపురం గ్రామం రూ. 10వేలు, 4వ స్థానం గుడికల్లు గ్రామం రూ.8 వేలు, 5వ స్థానం గద్వాల జిల్లా గట్టు గ్రామం రూ.5వేలు, 6వ స్థానం మాచాపురం గ్రామం రూ.3వేల అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పై తిమ్మారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ ఖాసింవలి, సీనియర్ నాయకులు నడిపి పీర్సబ్, నాగలదిన్నె రంగయ్య శెట్టి, సుధీర్, కిషోర్, మాచాపురం ఎస్. బడేసాబ్, సద్దాం హుస్సేన్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ మఠంలో బంగారు పల్లకి

విశాలాంధ్ర - మంత్రాలయం : పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనం అర్చకులు వేదవ్యాస స్వామి, సహాయ పీఆర్వో హొన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఘనంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు.సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజీ శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్, మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్,పీఆర్వో ఐ.పి.నరసింహ మూర్తి,సెక్యూరిటీ సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో వాజ్పేయి పాత్ర ఎంతో పెద్దది

విశాలాంధ్ర-హొళగుంద : దేశ అభివృద్ధిలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్పేయి పాత్ర ఎంతో పెద్దదని రాష్ట్ర బిజెపి కౌన్సిల్ల సభ్యుడు అన్నారు. హొళగుంద మండలంలో బిజెపి ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ వాజపేయి 1924 డిసెంబర్ 25 - 2018 ఆగస్టు 16మధ్య ప్రదేశ్ లోని గ్వాలియర్లో జన్మించిన అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడని కొనియాడారు. వాజ్పేయి మొదటిసారిగా రెండవ లోక్‌సభకు ఎన్నికయ్యారు. అలాగే14వ లోక్‌సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారనీ 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారని అన్నారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవిలభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. అలుపెరుగని రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నారని పేర్కొన్నారు. దేశానికి చేసిన విశేష సేవలకు భారత ప్రభుత్వంభారతరత్న పురస్కారాన్ని ఇచ్చి గౌరవించిందనీ అన్నారు. పుట్టినరోజు అయిన డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీవాజపేయికి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ చిదానంద, హొలగుంద సింగల్ విండో డైరెక్టర్ ఏ ఈ ఎన్ ప్రసాద్, కాశీ విశ్వనాథ్ గౌడ్ , జనరల్ సెక్రెటరీ ఉల్లిగన్న , మహేష్ , బిశ్వాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యేసుక్రీస్తు వేదికలు

విశాలాంధ్ర - చిప్పగిరి: ఏసుక్రీస్తు మానవాళికి మార్గదర్శకం కావాలని చిప్పగిరి సీయోను ప్రార్థన మందిర పాస్టర్లు జయ, రాజు,కుమార్ సూచించారు. ఏసుక్రీస్తు జన్మదిన క్రిస్మస్ వేడుకలను సంఘ పెద్దలు,యవనస్తులు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నుండి గురువారం ఉదయం, సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు యేసుక్రీస్తు మన పాపముల కోసం ఆయన పాప పరిరక్షణ కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని పేర్కొన్నారు. ప్రేమ,త్యాగం,మానవత్వ విలువలు మనందరి జీవితాలకు మార్గదర్శకంగా నిలవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ పరలోకంలో స్థానం ఉండాలంటే భూలోకంలోనే చేడు అలవాట్లకు దూరంగా ఉంటూ వాక్యానుసారంగా నడుచుకొని లోబడి జీవించినప్పడే పరలోక రాజ్యంలో స్థానం ఉంటుందన్నారు. ఏసుప్రేమ,కరుణ మన హృదయాల్లో నిలిచే రోజే నిజమైన క్రిస్మస్ అని అభివర్ణించారు.ఈ పండుగ మీ ఇంటికి శాంతి ఆనందం తీసుకురావాలని,అందరూ సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.అలాగే మండల పరిధిలోని రామదుర్గం పురాతన చర్చ్‌తో పాటు నగరడోన,నేమకల్,ఏరూరు,దేగలహాల్,సంచర్ల తదితర గ్రామాలలో చర్చిల నందు క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.